విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అమ్మ పాలు అమృతం: సలీమున్నీసా

విశాలాంధ్ర-కూచిపూడి: అమ్మ పాలు అమృతమని బిడ్డ పుట్టిన అరగంట లోపుగా తల్లిపాలు తాగించాలని మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా పేర్కొన్నారు. ఈనెల7వ తారీఖు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు రెండవరోజైన శుక్రవారం అయ్యంకి-1 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భవతులకు బాలింతలకు పలు సూచనలు ఇచ్చారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాలు తాగిన పిల్లలలో తెలివితేటలు అధికంగా ఉంటాయని ఆమె పేర్కొంటూ మన పూర్వీకులు చెప్పిన విధంగా పిల్లలకు తల్లిపాలు పట్టించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వెంకటేశ్వరమ్మ, ఏఎన్ఎం ఆర్ కుమారి, ఎం.ఎల్. హెచ్. పి. డి సంధ్య, ఆశా వర్కర్లు డి.అమ్మాజీ,పి నవీన, పి. రోస్లీనతదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గూడపాడు అంగన్వాడి కేంద్రం2లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్వైజర్‌తోపాటు అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ సుకన్య, కే వాణిశ్రీ, రెండు కేంద్రాల పరిధిలోని బాలింతలు గర్భవతులు తల్లులు హాజరైనారు.

మెకానిక్‌లు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం లోని టూ వీలర్ యూనియన్ సర్వసభ్య సమావేశం పెదపూడి లోని అమ్రాన్ డిస్ట్రిబ్యూటర్ యూనియన్ ఉపాధ్యక్షులు ఈడే శివ నాగేశ్వరావు షాపులో శుక్రవారం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు షేక్ రియాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పామర్రు టు వీలర్ యూనియన్ అధ్యక్షులు పామర్తి ఆంజనేయులు. కూచిపూడి మానవత స్వచ్ఛందసేవా సంస్థ అధ్యక్షులు తాళ్లూరి మోహన్ కుమార్ జ్యోతి ప్రజలచేసి కార్యక్రమాన్ని. ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవాధ్యక్షుడు పిట్టు శ్రీనివాసరావు మాట్లాడుతూ మన యూనియన్ సభ్యత్వ నమోదులోనే కాకుండా క్రమశిక్షణలో కూడా ముందుండి మొవ్వ మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ సందర్భంగా బిఎస్ సిక్స్ ట్రైనింగ్ అయిన మెకానిక్స్‌కు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు యూనియన్ కార్యవర్గ సభ్యులు. మొవ్వ మండలం యూనియన్ కార్యవర్గ సభ్యులు, మెకానికులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయ సమీపంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని మండలి వెంకట్రామ్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు వెంకట్రామ్ క్రీయాశీలక సభ్యత్వం అందచేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పార్టీ నాయకులు గుడివాక రామాంజనేయులు, కోసూరు అవినాష్, సింహాద్రి బుజ్జి, వీర మహిళలు బచ్చు కృష్ణకుమారి, బండె నాగ మల్లేశ్వరి, నాయకులు గుగ్గిలం అనీల్ కుమార్, పప్పుశెట్టి శ్రీను, రేపల్లె రోహిత్, అడపా ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో పిచ్చి కంప తొలగింపు

విశాలాంధ్ర అవనిగడ్డ : ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను, ముళ్ళకంపను, పుట్టలను తొలగించి శుభ్రం చేశారు. జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ అన్నపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సేవా పథకం ప్రత్యేక క్యాంప్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాల పక్కన క్రీడా మైదానంలో ఉన్న చెత్త, ముళ్ళకంపలను, పుట్టలను తొలగించి శుభ్రం చేశారు. విద్యార్థి దశ నుండే సేవను లక్ష్యంగా చేసుకుని సేవను అలవరుచుకోవడం కోసం జాతీయ సేవా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. సాయంత్రం కాళాశాలలో ప్రిన్సిపాల్ పి రేఖారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ పాల్గొని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేసి మాట్లాడారు.

పింగళికి 'భారతరత్న' ఇవ్వాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కూచిపూడి: జాతీయ పతాక రూపశిల్పి జన్మస్థలమైన భట్లపెనుమర్రు గ్రామం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పామర్రు నియోజకవర్గంలో లో ఉండటం పూర్వజన్మ సుకృతమని శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పింగళి వెంకయ్య 161 వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారంభట్ల పెనుమర్రు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని గంటల వ్యవధిలో జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసి ఈ గ్రామానికి గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొంటూ ఆయనకు భారతరత్న తో సత్కరించడానికి తన వంతు కృషి సల్పుతానని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ మట్టాఇందిర, పంచాయతీ కార్యదర్శి దేగల ఝాన్సీ లక్ష్మి, గ్రామస్తులు గొట్టిపాటి శ్రీధర్, చలసాని అశోక్ కుమార్, చలసాని శ్రీనివాసరావు, సంగిశెట్టి నాగభూషణం, తరకటూరినాని మాజీ సర్పంచ్ కొడాలి దయాకర్,, నాగరాజు, రాఘవేంద్రరావు, తాతా నారాయణరావు, శీలం బాబురావుతాతినేని పూర్ణచంద్రరావు , గ్రామస్తులు సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై రిట్ పిటిషన్: పొంగులేటి

విశాలాంధ్ర - గుడివాడ : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుపై రిట్ పిటిషనన్ సోమవారం సుప్రీంకోర్టులో వేస్తున్నట్లు ఆదిమాంధ్ర జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్ర నగర్‌లోని అంబేద్కర్ భవనంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పొంగులేటి జయరాజు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ వల్ల మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టాడమేన్నారు. అంబేద్కర్ రచిన రాజ్యాంగంలో ఎస్సీ, బిసి, మైనార్టీలు కలసి రాజ్యాధికరం సాధించేందకు కలసి ఉండలన్నారు. ఎస్సీలు కలసి ఐక్యతతో ఉంటే పెత్తదారులు అటలు సాగవని మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి వర్గీకరణ పేరుతో మరీంత దూరం చేస్తునరన్నారు. సోమవారం సుప్రీంకోర్టులో వర్గీకరణ తీర్పుపై రిట్ పిటిషన్‌ను మాలమాహానాడు అధ్వర్యంలో వేస్తునట్లు తెలిపారు. వేముల శేఖర్, యర్రమాల వీరాస్వామి. దోమతోటి రత్నకర్, కర్రే నాని, గోదా స్టివెన్‌స్టన్, పి.చంద్రశేఖర్, పోతురాజు పాల్గొన్నారు.

విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాలల

అవసరాలు అప్లోడ్ చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పాఠశాలల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా శాఖ ఆధ్వర్యంతో నిర్వహిస్తున్న విద్యాంజలీ పోర్టల్‌లో పాఠశాలలకు ఏమేమి అవసరాలు ఉన్నవో ప్రధానోపాధ్యాయుల ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. గ్రామాల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వవిద్యార్థుల చిరునామాలు, ఫోన్ నెంబర్లు, ఈ మెయిల్ అడ్రస్‌లు సేకరించాలన్నారు. పూర్వ విద్యార్థుల ద్వారా ఆయా పాఠశాలలకు అవసరమైన వసతులు సమకూర్చుకునేందుకు కృషి చేస్తారన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన పోషకాహార పెరటి తోటల పెంపకం కార్యక్రమం 100 పాఠశాలలకు 83 పాఠశాలల్లో ప్రారంభించామని, మిగిలిన పాఠశాలల్లో సత్వరమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ వారి పాఠశాలల రోజువారి పురోగతి ఫోటోలు తీసి వాట్సాప్ గ్రూప్లో పంపాలన్నారు. నా మొక్క నాబాధ్యత పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కకు ఒక విద్యార్థి పేరు పెట్టి, ఆ విద్యార్థికి ఆమొక్క పై ఆత్మీయ బంధం కలిగేలా చూడాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లాలో సజావుగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాధికారులు పాఠశాలలను తనిఖీ చేసి భోజనం రుచి చూడాలని అవసరమైతే వంట ఏజెన్సీలకు సూచనలు జారీ చేయాలన్నారు. భోజనం మెనూ ప్రకారం ఉంటుందీ లేనిది పరిశీలించాలన్నారు. మన బడి మన భవిష్యత్తులో భాగంగా ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సరఫరా,సిబ్బందికి విద్యార్థులకు ఫర్నిచర్, ల్యాబ్‌లు, నల్ల బోర్డులు, వంటశాలలు, ప్రహరీలు, పాఠశాలలకు రంగులు ఉన్నాయో లేదో గమనించి వాటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాలల్లోని వివిధ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ఆపనులను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఈఓ తహేరా సుల్తానా, సర్వశిక్ష ఏపిసి శ్రీరాములు నాయక్, ఆర్ఐఓ రవికుమార్, డిఐఈఓ పిబి. సాల్మన్ రాజు, ఉపవిద్యాధికారులు పద్మారాణి, శేఖర్ సింగ్, సర్వ శిక్ష సెక్టోరల్ అధికారులు సుభాని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసుపత్రిలో ఓపి రిజిస్టర్ తనిఖీ చేసి సక్ర మంగా మందులు అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. చికిత్సలు అందించడంలో నిర్లక్ష్యం వహించినా, ఏదైన సమస్యలు తలెత్తినా ప్రజా వేదికలోని తన కార్యాలయం దృష్టికి తీసుకువస్తే తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. హాస్పిటల్ అభివృద్ధిపై జిల్లా అధికారులతో శనివారం సమావేశం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అసుపత్రి సూపరిండెంటెంట్ ఇందిరా దేవి, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

పింగళి తెలుగువారు కావడం గర్వకారణం: మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీక్షేత్రంలో వందేమాతరం, భారతమాత ముద్దుబిడ్డ, త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. పింగళి వెంకయ్య తెలుగువారు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అని భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మన దేశానికి అంటూ ఒక జాతీయ పతాకం ఉండి తీరాలనే కృత నిశ్చయంతో మహాత్మాగాంధీని ఒప్పించి మన దేశానికి అద్భుతమైన తివర్ణ పతాకాన్ని అందించిన మహనీయుడు పింగళి వెంకయ్య అన్నాడు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు విభిన్న రంగాల్లో భారతదేశానికి సేవలు అందించి బహుముఖ ప్రజ్ఞశాలిగా పింగళి వెంకయ్య ఖ్యాతి ఘటించారని, జాతీయ పతాక రూపకర్తగానే కాకుండా జపాన్ వెంకయ్యగా, పత్తి వెంకయ్యగా, వజ్రాల వెంకయ్యగా పింగళి అనేక రంగాల్లో రాణించి మన దేశానికి విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పాత ఎడ్లంక మాజీ సర్పంచ్ సైకం బాబూ రావు, ఎం.పి.టి.సి తోట గణేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష తదితరులు పాల్గోన్నారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆద్వర్యంలో పింగళి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. చరిత్ర అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటిష్ వారి సైన్యంలో చేరి ఆ సైన్యంలో తెల్ల దొరలు వారి జాతీయ జెండాకు సెల్యూట్ చేయడం చూసి మన దేశానికి కూడా ఇలాంటి గుర్తింపు ఉండాలనే విధంగా జాతీయ జెండాను తయారుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎ వీరకుమారి, భౌతికశాస్త్ర అధ్యాపకులు బి సంధ్య, బెస్ట్ వాలంటీర్ బచ్చు ఆదినారాయణరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా శానిటేషన్ పనులు

విశాలాంధ్ర అవనిగడ్డ : పంచాయితీ పరిధిలో ముమ్మరంగా శానిటేషన్ పనులను పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు.

శుక్రవారం మండలీనగర్, సింహాద్రి కాలనీ, సీతాయలంక ప్రాంతాల్లో మురుగు గుంటలలోని నీటిని బయటకు మళ్ళించి సున్నం, బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు మందును పిచికారి చేశారు. శానిటేషన్ పనులు పంచాయితీ సిబ్బంది ముమ్మరంగా చేయడంతో డయేరియా నియంత్రించవచ్చని,

ఈ విధంగా ప్రతి నెల క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు నిర్వహిస్తే గ్రామంలో దోమల బెడద కూడా తగ్గుతుందని పలువురు పేర్కొన్నారు. డయేరియా రాకుండా గ్రామంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఇటీవల సూచనలు చేయడంతో మండలి సూచనల మేరకు ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి కమ్మిలి బాల సుందరి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా పనులను పర్యవేక్షించారు.

మువ్వన్నెల జెండా రూపకర్త పింగళి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయంలో మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు శుక్రవారం విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా వాసి కావడం మన దేశానికి విశ్వవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడం, ప్రజల మధ్య సోదర భావం పెంపొందించే శక్తి జాతీయ పతాకం ద్వారా పొందామన్నారు. రెక్టార్ ఎంవి. భసవేశ్వరావు మాట్లాడుతూ బాబాసాహెబ్ డా. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశాన్ని ఒక్క తాటిమీద నడిపిస్తుంటే, పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం దేశ ప్రజల్లో ఉత్సాహం నింపిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఎం.బాబూరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో విశ్వవిద్యాలయంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఎం. కోటేశ్వర రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. రాంబాబు, ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రామ్ అధికారులు గోపి, కవిత, సుజయ్ పాల్గొన్నారు.

కోసూరులో దోమల మందు పిచికారి

విశాలాంధ్ర-కూచిపూడి: కోసూరు గ్రామంలో శుక్రవారం "ఫ్రైడే ఫ్రైడే" సందర్భంగా దోమల నిర్మూలన కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ సహకారంతో గ్రామ అధికారులుచేపట్టారు. దీనికోసం పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం.ఎస్.ఎస్. మూర్తి పర్యవేక్షణలో ఎబెట్ మందు ద్రావణాన్ని పంచాయతీ సిబ్బందితో స్ప్రే చేయించారు. అలాగే ఆరోగ్య శాఖ కార్యకర్తలు డ్రై డే వేడుకలు నిర్వహించారు.

బాబోయ్.. కోనోకార్పస్ మొక్కలా..!

- నాటొద్దని ప్రభుత్వం ఆదేశాలు
- ప్రత్యామ్నాయాలు పైనే అటవీశాఖ దృష్టి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కోనోకార్పస్ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించొద్దని అటవీశాఖకు ఆదేశాలు జారీ చేశారు. పలు ప్రాంతాల్లో భారీగా పెరిగిన కోనోకార్పస్ వృక్షాలను తొలగిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఖాళీ ప్రాంతాల్లో పెంచడానికి కోనోకార్పస్ మొక్కలను నాటడాన్ని ప్రోత్సహించొద్దని, ఈ మొక్కలకు ప్రత్యామ్నాయంగా ఇతర మొక్కలను సూచించాలని కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మొక్కల వేరు వ్యవస్థ భూగర్భంలోని నీటి పైపులను పాడుచేస్తున్నట్లు తేలింది. ఈ మొక్కలను ఒకే చోట అధిక సంఖ్యలో నాటడం వలన ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు ఆస్తమా, ఉబ్బసం వంటి ఇబ్బందులు తలెత్తినట్లు పరిశోధనల్లో వెల్లడయిందని చెబుతున్నారు. ఐతే మచిలీపట్నం విజయవాడ రోడ్లో, బందరు కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీటాకీస్ సెంటర్ వరకు, గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలక్టరేట్ వరకు, మూడు స్తంభాల సెంటర్ నుంచి పెడన రోడ్డు వరకు బైపాస్ రోడ్డులోని డివైడర్ల మధ్య ఈ మొక్కలు విస్తృతంగా నాటారు. కలెక్టరేట్‌లో, చిలకలపూడి రోడ్డులో రోడ్ల మార్జిన్‌లకు ఇరువైపులా, కేవీఆర్ పార్కు వద్ద పెద్ద సంఖ్యలో ఇవి కన్పిస్తున్నాయి. మూడు,నాలుగేళ్ల క్రితం నాటిన ఈ మొక్కలు పలు ప్రాంతాల్లో వృక్షాలుగా ఎదిగాయి. ఈ మొక్కల పెంపకంపై ప్రస్తుతం చర్చ ప్రారంభమవడంతో మచిలీపట్నంతో పాటు గుడివాడ తదితర ప్రాంతాల్లో ఎదిగిన వృక్షాలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆశక్తికరంగా మారిన విషయం

అటవీశాఖ దృష్టి అంతా ప్రత్యామ్నాయాలపైనే

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం పెద్దఎత్తున చేపట్టాల్సి ఉంది. దీనికి వర్షాకాలం అనుకూలంగా ఉం టుంది. ఇప్పటి వరకు ప్రయివేటు సంస్థలు, కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు రోడ్ల పక్కన అందంగా కనిపించాలనే ఈ కోనోకార్పస్ మొక్కలను ప్రయివేటు నర్సరీల నుంచి ఎక్కువగా కొనుగోలు చేసి నాటాయి. తాజాగా ఈ మొక్కల పెంపకాన్ని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో నిలిపివేశాయి. జిల్లా అటవీశాఖ అధికారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించారు. కృష్ణాజిల్లా పెడన మండలం నందమూరులో నర్సరీలో వేప మొక్కలు 5 వేలు, మద్ది మొక్కలు 600, నేరేడు మొక్కలు 2 వేలు, వెదురు మొక్కలు 1000, పెదమాను 500, వేగిస మొక్కలు 200. చింత మొక్కలు 200. మహాగని మొక్కలు300, రోజ్ ఉడ్ మొక్కలు 400 చొప్పున మొత్తం 10,400 మొక్కలు ఈ సీజన్లో నాటడానికి అటవీశాఖ సిద్ధం చేసింది. ప్రత్యామ్నాయ మొక్కలు నాటాలని జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. కోనోకార్పస్ మొక్కలు నాటడాన్ని నిలిపివేయాలని, వాటిని ప్రోత్సహించొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నందమూరులోని అటవీశాఖ నర్సరీలో ప్రత్యామ్నాయ మొక్కలు అందుబాటులో ఉంచామని, మొక్కలు అవసరమైన వారు అటవీశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి రూ.23 కోట్ల మంజూరు: వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి 23 కోట్ల ఎన్ఆర్‌జిఎస్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. నిధుల సద్వినియోగంపై ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాధాన్యత వారీగా గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అంచనాలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ముంపు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ సమస్యల తీవ్రత ఉన్న గ్రామాల్లో ఎన్ఆర్‌జిఎస్ నిధులు వినియోగిస్తామన్నారు. ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థలేని గ్రామాలు నియోజకవర్గంలో అనేకం ఉన్నాయన్నారు. డ్రైనేజీలను నిర్మించే అవకాశం లేనిచోట కచ్చితంగా కచ్చా డ్రెన్ తవ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాస్, గుడివాడ రూరల్, నందివాడ మండల పార్టీ అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, ఉపాధి హామీ పథకం ఎపిఓ దేవానందరాజు, వివిధ శాఖల అధికారులు రాధాకృష్ణ, సూరిబాబు, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం మధ్యాహ్నం సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ,విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వసతి గృహాల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు ఇతర వసతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. దివ్యాంగులకు చేతి కర్రలు, వినికిడి పరికరాలు, మూడు చక్రాల సైకిళ్ల పంపిణీపై ఆరా తీసారు. బీసీ సంక్షేమ శాఖలో విధులు నిర్వర్తించేందుకు సిబ్బంది కొరత ఉందని కలెక్టర్‌కు తెలిపారు. దీనిపై సంబంధిత ప్రిన్సిపల్, సెక్రటరీకి రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ కె. శంకర్‌రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి. ప్రకాష్ రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి. వాడ్రేవు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్

విశాలాంధ్ర- మచిలీపట్నం: ఉపాధ్యాయులు ఉండడానికి సరిపడా కోటర్స్ రూములు ఏర్పాటు చేయాలి డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పాఠశాల ఇరువైపులా ప్రహరీ గోడ లేకపోవడం విద్యార్థులను చూసుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. అదేవిధంగా పాఠశాల లోపల ఆవరణలో పూల మొక్కలు , కూరగాయల మొక్కలు పెంచుకుంటున్నారు, వాటిని బయట నుంచి పశువుల లోపలికి ప్రవేశించి తొక్కి పాడు చేస్తున్నాయని గుర్తించారు. . ఈ నేపథ్యంలో వెంటనే ఆలోచించి ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వాటర్ ట్యాంకు కూడా శిథిల అవ్యవస్థలో ఉందని గమనించారు. ఆ వాటర్ ట్యాంక్‌ను క్లీన్ చేయటానికి కూడా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కన్వీనర్ సాదిక్ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూ బాలుర వసతి గృహంలో అదనపు గదులను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం రాత్రి ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అవినిగడ్డలో ఉన్న ఎస్‌డబ్ల్యూ బాలుర వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పడుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావాల్సిన అన్ని గదులు లేకపోవడం వలన ఒక్క రూములో 10 నుంచి 15 మంది పడుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వసతి గృహంలో విద్యార్థులకు సరిపడే గదులు లేకుండా ఉంటే ఏఎస్‌డబ్ల్యూ ఒక గది కార్యాలయంలో వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే ఆలోచించి అక్కడ నుంచి ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయాన్ని మరొక చోటకు తరలించి విద్యార్థుల సమస్యను పరిష్కరించే వైపుగా ఆలోచించాలని కోరారు. అదే విధంగా ఆదనపు గదులు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీలతోనే దేశ భవిష్యత్తు..

రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి: భారత దేశానికీ కమ్యూనిస్టుపార్టీల ప్రాధాన్యత అవసరమని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ పేర్కొన్నారు. మహిళనసమాఖ్య నాయకురాలు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు చలమల శెట్టి సీతామహాలక్ష్మీ 4వ వర్ధంతి మండల పరిధిలోని నూకలవారి పాలెం లో శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెనర్జీ మాట్లాడుతూ భారతదేశంలో మతతత్వ పరిపాలన జరుగుతుందని ప్రధాని మోదీ కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని దుయ్యబట్టారు స్వయం ప్రతిపత్తి కలిగిన ఈసంస్థను రాజ్యాంగ బద్ధంగా నడవనివ్వడం లేదన్నారు కమ్యూనిస్టు ఉద్యమం లేకపోతె ప్రజాస్వామ్య పరిరక్షణ కష్టతరమన్నారు. ఎంతటి ప్రమాదకరమైన సంకేతాలు గమనించి కమ్యూనిస్టులు ఐక్యమై పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు రామలింగయ్యల స్ఫూర్తితో సీతామహాలక్ష్మీ ముందుకు సాగరని తెలిపారు. అటు కుటుంబ బాధ్యతలను అలాగే పార్టీ బాదేతలను సమానంగా నిర్వహించారన్నారు. సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా భర్త కామ్రేడ్ కృష్ణారావు అడుగు జాడల్లో నడుస్తూ మహిళలపట్ల జరుగుతున్నా అన్యాయాలను ఎదురిస్తూ మహిళల స్వావలంబనకోసం పాటుపడ్డారని గుర్తుచేశారు. తొలినాళ్ళనుండి కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తగా, ఎర్రజెండా నీడలోనే తుదిశ్వాస వరకు పోరాటం చేసారన్నారు. గ్రామాలలో పార్టీ బలోపేతానికి సీతామహాలక్ష్మీ కృషిచేశారన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ కుటుంబాలు ఎక్కడ ఉన్న ఉద్యమానికి చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు. సీత మహాలక్ష్మిని ఆదర్శంగా నేటి కమ్యూనిస్టులు పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు చంద్ర రాజకుమారితో కలిసి అనేక మహిళా ఉద్య మాలలో పోరాటాలు చేసారని గుర్తుచేశారు. సీతమహాలక్ష్మి కుమారులు ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డా తల్లి తండ్రుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతీ సంవత్సరం ఇక్కడికి వచ్చి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

పార్టీ బలోపేతనికి విరాళం

కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి సీతా మహాలక్ష్మి కుమారులు చలమల శెట్టి వెంకటరావు, చలమలశెట్టి నాగభూషణరావులు రూ 5 వేలు విరాళం అందించారు. తల్లి చలమలశెట్టి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ప్రతి ఏడు ఈ మొత్తాన్ని వారు పార్టీకి అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుపై ఎమ్మార్పీస్ నాయకుల హర్షం

విశాలాంధ్ర - పమిడిముక్కల: గత ముప్పై సంవత్సరాల గా ఎస్సీ వర్గీకరణ కు పోరాటాలు చేసిన మందా కృష్ణ మాదిగ కల నేటికీ సాకారమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుమర్తి దినేష్ బాబు మాదిగ అన్నారు.శుక్రవారం కపిలేశ్వరపురం, వీరంకిలాకులో కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ఆయా గ్రామాల్లోని బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాట్లాడుతూ కృష్ణ మాదిగ జీవిత శ్రమే వర్గీకరణ ఫలితమన్నారు అఖిలపక్ష నాయకులు తో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మార్పీస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లారి దినేష్ బాబు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వలన 59 ఉప కులాలు వారికి సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ వేల్పూరి మధు మాట్లాడుతూ ఎస్సీ లో అన్ని ఉప కులాలకు న్యాయం జరగాలని దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషి ఫలితంగానే నేడు ఈ తీర్పు సాకారమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐలా భోగయ్య దావీదు మారపాక మహేష్ కె.కోటేశ్వర రావు జి.బుజ్జి పి.చంద్రపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు సందర్భంగా శుక్రవారం విజయవాడ ఆకాశవాణి కేంద్రం డిడిజి సోమేశ్వరరావు ఘన నివాళులర్పించారు. ఆకాశవాణి కేంద్రంలో పింగళి వెంకయ్య కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి ఆకాశవాణి ఉద్యోగ సిబ్బంది అంజలి ఘటించారు. అనంతరం సోమేశ్వరరావు మాట్లాడుతూ త్యాగనిరతిని కాషాయం, స్వచ్ఛతను తెలుపు, ప్రకృతి పచ్చదనాన్ని తెలిపే ఆకుపచ్చ రంగులతో రూపొందించిన జాతీయ పతాక తత్వాన్ని ప్రతి భారతీయుడు తెలుసుకొని నడుచుకోవాలని, దేశభక్తిని ప్రబలం చేసుకోవాలన్నారు. కార్యక్రమ విభాగాధిపతి బి వెంకటేశ్వర్లు, ఎవో సూర్యనారాయణ, కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చుండూరు మాణిక్యరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల ఆయాలకు పని భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాజకీయ కక్ష సాధింపులతో తొలగించిన పాఠశాల ఆయాలను తిరిగి విధుల్లోకి తీసుకోవటంతోపాటు, వారికి పని భద్రత కల్పించాలని ఏఐటీయూసీ నాయకుడు, పాఠశాల ఆయాల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.త్యాగరాజు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన ప్రతి సందర్భంలోనూ అరకొర వేతనాలతో పాఠశాలలో పారిశుధ్య పనులు చేసే మహిళలపై అధికారపార్టీ నాయకులు, అధికారులు వేధింపులకు దిగటం దారుణమన్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా విస్సన్నపేట, రెడ్డిగూడెం, తిరువూరు, గంపలగూడెం తదితర పలు పాఠశాలల్లో ఆయాలను సరైన కారణాలు లేకుండా విధుల నుంచి తొలగించారన్నారు. ఈ మేరకు వారికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ సహాయ డైరెక్టర్ వి.ఎస్.కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయాల సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు చాట్ల బాబూరావు, ఏఐటీయూసీ నాయకుడు వాకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ క్వారీ తవ్వకాలపై చర్యలు చేపట్టాలి

ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : పరిశ్రమలు, క్వారీలలో భద్రతను పర్యవేక్షించాల్సిన గనుల, పరిశ్రమల, కార్మిక, కాలుష్య నియంత్రణ శాఖల అధికారులు మామూళ్ళ మత్తులో జోగటం వల్లనే కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, ఇబ్రహింపట్నం మండలంలోని కోండపల్లి పారిశ్రామిక వాడలోని పరిశ్రమలు, వీటీపీఎస్ నుండి కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటున్నా అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరి స్తున్నారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. ప్రమాదానికి కారణమైన పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్సును వెంటనే సీజ్ చేయాలని, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లో క్వారీల అక్రమ తవ్వకాలు, కోండపల్లి పారిశ్రామిక కాలుష్యంపై సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్‌సెంటర్, గాంధీబోమ్మ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఇటీవల పరిశ్రమలలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్‌టీపీసీ, పరిటాల క్వారీ ప్రాంతాలలో జరిగిన ప్రమాదాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన కార్మికులు అసువులు బాయటంపై ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాలకు చెందిన అతి నిరుపేదలు పొట్ట కూటికోసం పొరుగు రాష్ట్రాలనుంచి వచ్చిన వారు ప్రాణాలు పణంగా పెట్టి క్వారీలలో పని చేస్తున్నారని చెప్పారు. ఎండనక, వాననక, బండరాళ్ళు దుమ్ము ధూళి మధ్యలో కుటుంబాలకు దూరంగా పనిచేస్తున్న కార్మికుల శ్రమను పెత్తందారులు దోచుకుంటున్నారని విమర్శించారు. కనీస రక్షణ కవచాలైన గ్లౌజులు, హెల్మెట్లు, బూట్లు కూడ ఇవ్వకుండా ప్రమాదకరమైన పనిని చేయిస్తున్నారని అన్నారు. నాసిరకమైన జెలిటన్ స్టిక్స్ ఇచ్చి కొండను పగుల గొట్టిస్తున్న సందర్భంలో కొన్నిసార్లు కార్మికుల ప్రాణాలు బండరాళ్ళ మధ్య తెల్లారిపోతున్నాయని పేర్కొన్నారు. ఇన్సురెన్స్, ఈఎస్ఐ వంటి కార్మిక చట్టాలను కూడా అమలు చేయడంలేదని మండిపడ్డారు. 300 ఎకరాల విస్తీర్ణంలో వున్న క్వారీలపై వేలాదిమంది ఆధారపడి వున్నారని చెప్పారు. ప్రభుత్వం 99 క్వారీలకు అనుమతి ఇచ్చిందని అదనంగా మరో 50 క్వారీలు అనధికారికంగా నడుస్తున్నా ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుందని ధ్వజమెత్తారు. అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతూ పరిశ్రమల పర్యవేక్షణను గాలికి వదిలి వేసారని విమర్శించారు. కమీషనర్ ఆఫ్ ఎంప్లాయిస్ కాంపెన్‌సేషన్ యాక్ట్ నిర్దేశించినట్లు ఈ క్వారీలో చనిపోయిన కార్మికుల వయసు మేరకు 35 ఏళ్ళ రాందేవ్ భాగేల్ కుటుంబానికి రూ.16,89,150/- ఇవ్వాలని కార్మికశాఖ అసిస్టెంట్ కమీషనర్ ఆదేశించి వారాలు దాటుతున్న బాధితులకు ఇంకా పరిహారం అందలేదన్నారు. ప్రభుత్వం మానవీయ కోనంలో ఆలోచించి మృతులు వీవీ.నాయక్, బత్తుల దుర్గారాజు, రాందేవ్ బాగేల్ కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి పారిశ్రామిక ప్రాంతాలలో వీటీపీఎస్ పరిశ్రమల నుండి వెలువడుతున్న వ్యర్థలు, బూడిద, కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం పాడవుతున్నా పట్టించుకోవాల్సిన అధికారులు పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్ళకు అలవాటు పడి పర్యవేక్షణ చేయడంలేదని, తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోట శ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు షేక్ నాగుల మీరా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లంకా గోవింద రాజులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్నీడు యల్లమందారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నాయకులు కేవీ.భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నగర కార్యదర్శి దోనేపూడి సూరిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కన్నా వెంకటేశ్వర రావు, బుద్ధవరపు వెంకట్రావు, పెయ్యల వెంకటేశ్వర రావు, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బంకా ఝాన్సీ, చేతి వృత్తి దారుల సంఘం నాయకులు తాడి పైడియ్య, డీహెచ్‌పీఎస్ నాయకులు సంగుల పేరయ్య, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి, సీతారావమ్మ, దక్షిణ మధ్య రైల్వే ప్రజానాట్యమండలి నాయకులు వెంకరత్నం, రంగారావు, బల్లి వెంకటేశ్వరరావు, దేవరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుబానీ, ఏఐయస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారెపు కార్తీక్ గిరిజన సమాఖ్య నాయకులు కట్టా చామంతి, యువజన నాయకులు నాగబాబు, శింగంశెట్టి మోహన్ ప్రసాద్, హరీష్,శిలారు,గిరి, సిపిఐ నాయకులు నాగభూషణం, షేక్ బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జనార్ధన్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కొట్టు రమణారావు వందన సమర్పణ చేసారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఎన్డీఏ ప్రభుత్వంతోనే అభివృద్ధి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నందిగామ: పల్లగిరి సమీపంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయము నకు దిగువ (రెండవ పక్క) రహదారికి ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య నందిగామ పట్టణ కౌన్సిలర్లు మరియు ఎన్డీఏ నేతలతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి కొండలు, గుట్టలు, గట్లను వారి ఆదాయ వనరులుగా మార్చుకొని అడ్డంగా దోచేశారని విమర్శించారు. ప్రజాభీష్ట మైన కూటమి ప్రభుత్వం జనరంజక పాలనను అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, గత ప్రభుత్వ అవినీతి మరకలన్నింటిని కూకటివేళ్ళతో సహా పెకలిస్తామని సౌమ్య తెలియజేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- కంచికచర్ల: పట్టణంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల ను నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి 12 నోటు పుస్తకాలతో పాటు సంబంధిత గ్రూప్ పాఠ్య పుస్తకాలు,బ్యాగు పంపిణీ చేశారు.ఇంటర్మీడియట్ బుక్స్ బయట కొనుగోలు చేయాలంటే భారీగా ఖర్చవుతోందని.ప్రభుత్వ కాలేజీల్లో చదివేవారికి అధిక భారం పడకుండా ఉండాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు,సీనియర్ నాయకుడు నన్నపనేని నరసింహారావు,సీనియర్ నాయకుడు గుత్తా రత్నం, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు, కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా వెంకట్రావు,కంచికచర్ల వార్డు నెంబర్ గుత్తా ఓంకార్,వేమా కిశోర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ హఫీజ్ అహ్మద్, డిఈఓ సిఎస్ఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలతోనే రోగ నిరోధక శక్తి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎమ్మెల్యే తాతయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని అన్నారు. తల్లిపాలతో బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి మంచి పోషణ లభిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు, బాలికలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పరంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

షేక్ ఖాజాకు ఘనసన్మానం

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల సైదా సేవా సమితి అధ్యక్షులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సభ్యులు షేక్ ఖాజా సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం సామినేని ఉదయభాను జన్మదిన వేడుకల్లో భాగంగా జగ్గయ్యపేటలో సొంత నిధులతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఖాజాను విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయభాను వారి సతీమణి ఫౌండేషన్ చైర్మన్ విమలభాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ డ్రిల్లింగ్ పనులు చేస్తూ తనకు ఉన్న దానిలో పలువురికి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఖాజా సేవలు అభినందనీయమన్నారు. ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటుచేసి ఆపదలో ఉన్నవారికి ఆసుపత్రికి చేరుస్తూ ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. వృద్ధులైన భవన నిర్మాణ కార్మికులకు సొంత నిధులతో పెన్షన్ ను అందిస్తున్నారని చెప్పారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవడం గొప్ప విశేషం అన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ: టాప్ స్టార్స్ హాస్పిటల్, కామయ్యతోపు సెంటర్, కానూరు, ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ అల తారక రామారావు సహకారంతో ఈ నెల 4వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరుకానున్నారు. ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో బ్లడ్ సుగర్, ఈసీజీ, టుడి ఈకో, బీపీ, ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, గుండె తదితర వైద్య నిపుణులు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తారు. సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు.

ఒలింపిక్స్ మెడల్స్‌పై గురిపెట్టండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఒలింపిక్స్‌లో విజయాలు సాధించేలా కోచింగ్ ఇవ్వాలని, క్రీడాకారులకు సకల సౌకర్యాలు కార్పొరేషన్ ఎల్లప్పుడూ కల్పిస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఎంజీ రోడ్‌లోని అండమూడి రాజగోపాలరావు(డీఆర్ఆర్) ఇండోర్ స్టేడియంను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. దండమూడి రాజగోపాల్‌రావు స్టేడియంలో ఉన్న వసతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేడియంలో అవసరమయిన మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన కోచింగ్ ఇచ్చి ఒలంపిక్స్‌లో విజయాలు సాధించే విధంగా వాళ్లలో ప్రేరణ కల్పించాలని, అందుకు అవసరమయిన వసతులు నగరపాలక సంస్థ కల్పిస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో డీఎఫ్ఓ, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ డి.మాల్యాద్రి, ఎస్ఎఫ్ఓ ఎం.రాజా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్లోనే కాపురం!

- ఒక గదికి కర్టెన్లు కట్టి రెండేళ్లుగా దంపతుల నివాసం
- పటమట జెడ్పీ హైస్కూలులో వింత పరిస్థితి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విద్యార్థులకు కంప్యూటర్ పాఠాలు బోధించేందుకు వచ్చిన ఓ మహిళ తన భర్తతో కలిసి ఏకంగా పాఠశాలలోనే కాపురం పెట్టారు. పాఠశాలలోని ఒక పెద్ద హాలులో కర్టెన్లు కట్టుకుని రెండేళ్లుగా నివాసం ఉంటున్నారు. ఈ విచిత్ర పరిస్థితి విజయవాడ పటమటలోని కేబీసీ జెడ్పీ హైస్కూలులో నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలు... విజయవాడ పటమటలోని కేబీసీ జెడ్పీ హైస్కూలు విద్యార్థులకు కంప్యూటర్ పాఠాలు బోధించేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా నాలుగేళ్ల కిందట ఒక మహిళ వచ్చారు. రెండేళ్లు ఆమె తన ఇంటి వద్ద నుంచే పాఠశాలకు వచ్చి పాఠాలు బోధించి వెళ్లేవారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు గానీ పాఠశాలలోని హాలును ఆమెకు అప్పగించారు. దీంతో అక్కడ కర్టెన్లు కట్టుకుని తన భర్తతో సహా వచ్చి కాపురం పెట్టారు. నెమ్మదిగా ఆమె కంప్యూటర్ పాఠాలను పక్కనపెట్టి మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులతో పరిచయం పెంచుకున్నారు. ఆమెతోపాటు భర్త కూడా వంట ఏజెన్సీలో పని చేయడం ప్రారంభించారు. భార్యాభర్తలు మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకుల వద్ద కూలి పని చేస్తూ పాఠశాలలోనే ఉంటున్నారు. వీరు 24 గంటలు పాఠశాల ఆవరణలో ఉంటుండటంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన నైట్ వాచ్‌మెన్ విధులను కూడా మార్చివేసినట్లు తెలిసింది. రాత్రి విధులు నిర్వర్తించాల్సిన వాచ్‌మెన్‌ను పగలు డ్యూటీకి వినియోగిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆ దంపతులు కాపురం ఉంటున్న హాలును గతంలో విద్యార్థుల భోజనశాలగా, ఉపాధ్యాయుల సమావేశ మందిరంగా వినియోగించుకునేవారు. కానీ వీరు పాఠశాలలోనే కాపురం పెట్టడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి 1,100 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో తరగతి గదులు, సమావేశ మందిరం అవసరం ఉంది. అయినా విద్యార్థులు, ఉపాధ్యాయుల అవసరాలను పట్టించుకోకుండా ఇలా ప్రైవేట్ వ్యక్తులు కాపురం ఉండేందుకు ప్రత్యేకంగా పెద్ద హాలును కేటాయించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దుర్గా కో ఆపరేటీవ్ బ్యాంకు ఖాతాదారులకు న్యాయం చేయండి: జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(ఒన్‌టౌన్): విజయవాడ నగరంలోని దుర్గా కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.సృజనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ ఎంతోమంది పేద, మధ్య తరగతి వారి ఆర్థిక స్థితిని పెంపుదలకు ఉపయోగపడిందని అనేకమంది ఈ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసుకున్నారని తెలిపారు. 2022 జూలైలో డిపాజిట్స్ కాలపరిమితి ముగిసినప్పటికీ ఆర్‌బీఐ ఆదేశాలను పాటించకపోవటంతో ఖాతాదారులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడంతో డిపాజిట్ దారులు వారి పిల్లల వివాహాలు, చదువులకు ఉపయోగపడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అందరికీ చెల్లించవలసినది సుమారు 57 కోట్ల 45 లక్షలుగా గా ఉందన్నారు. అ ఈ బ్యాంకుకు సంబంధించిన డబ్బులు ఇతర బ్యాంకులలో సుమారు 64 కోట్ల 92 లక్షల రూపాయలు డిపాజిట్ చేశారని చెప్పారు. సదరు మొత్తం విత్ డ్రా చేసి దుర్గా కోపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ దారులకు చెల్లించవచ్చని సూచించారు.

2018 నుండి 22 వరకు ఈ బ్యాంకులకు సేల్స్ ఆఫీసర్ కూడా లేరని, రుణంతీసుకున్న వారిని సక్రమంగా చెల్లించమని అడిగే నాథుడు లేకపోవడం ,తీసుకున్న వారు ఇబ్బందులు వలన చెల్లించకపోవడంతో చెల్లించవలసిన మొత్తం విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు ఉన్నారు.

చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిది: అనురాధ

విశాలాంధ్ర-విజయవాడ: దేశీ కళా అథెంటిక్ లూమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిల్క్ ఇండియా ఎక్స్‌పో 2024, ఎంజీ రోడ్ లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ లాంఛనంగా ప్రారంభించారు. ఈ నెల 2 నుంచి 7 వరకు ఈ ఎక్స్‌పో కొనసాగుతుందని తెలిపారు. "ఈ సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ లాంచ్‌లో పాల్గొనడం గౌరవం, ఆనందంగా ఉంది. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన మరియు విశిష్టమైన చరిత్ర ఉంది, మన సాంస్కృతిక ఫాబ్రిక్ లో చేనేత ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం మరియు అంకితభావాన్ని చెబుతుంది. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనం' అని అనురాధ అన్నారు. 'సిల్క్ ఇండియా ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతం అంతటా 50ం మాస్టర్ వీవర్ల నుండి చేతితో నేసిన వస్త్రాలు మరియు సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడింది. చీరలు, స్కార్ఫ్‌లు, బట్టలు, గృహ వస్త్రాలు మరియు మరిన్నింటితో సహా అనేక రకాల చేనేత ఉత్పత్తులను అన్వేషించండి, ఇవన్నీ సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి నైపుణ్యం కలిగిన నేత కార్మికులు రూపొందించారు, ఆగస్టు 7 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది అని ఆర్గనైజర్ సతీష్ కుమార్ తెలిపారు. సుమారు 20 పైగా రాష్ట్రాల నుంచి బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.

ఉదయభానుకు సర్పంచ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే.ప్రభుత్వ విప్, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జగ్గయ్యపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, గౌరవనీయులు సామినేని. ఉదయ భాను కి, శుక్రవారం పెనుగంచిప్రోలు గ్రామ మేజర్ పంచాయతీ సర్పంచ్, వేల్పుల పద్మ కుమారి. "పుట్టినరోజు "శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నెట్ కాప్ మాజీ చైర్మన్ వేల్పుల.రవికుమార్. పెనుగంచిప్రోలు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కర రావు , కాకాని పద్మ , ఉప సర్పంచ్ బాడిస పాపారావు , గ్రామ వైయస్సార్ పార్టీ నాయకులు రంగశెట్టి దుర్గా , బీసీ సెల్ నాయకులు కాశి రాజు , ఓర్సు గోపయ్య , చింతల రాజకుమార్. చేని మహేష్, మరియు మైనార్టీ సభ్యుడు షేక్ మ దా ర్ సాహెబ్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సామినేని ఉదయభాను కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటర్ డివిజనల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఆర్పీఎఫ్ జట్టు విజేత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఇంటర్ డివిజనల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఆర్పీఎఫ్ విజయవాడ డివిజన్ జట్టు వరుసగా 4వ టైటిల్‌ను కైవసం చేసుకుంది. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్)గుంతకల్ డివిజన్‌లో జూలై 29 నుండి 31 వరకు ఇంటర్ డివిజనల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. 31న జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయవాడ-గుంతకల్ డివిజన్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన పోటీ జరిగింది.నైపుణ్యం, జట్టు సమిష్టి కృషితో అద్భుతమైన ప్రదర్శనలో ఆర్‌పిఎఫ్ విజయవాడ జట్టు నిర్ణయాత్మక 3-0 ఆధిక్యంతో గుంతకల్ డివిజన్‌ను ఓడించి విజేతగా నిలిచింది. మ్యాచ్ స్కోర్లు 25-19, 25-11,25-14 ఈ విజయంతో విజయవాడ జట్టు టోర్నీలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వరుసగా నాలుగో చాంపియన్‌షిప్ విజయం సాధించింది.ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ వల్లేశ్వర బి తోకల ,అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ మధుసూదన్‌రావు ఆర్పిఎఫ్ జట్టు చూపిన అత్యుత్తమ పనితీరు , అంకితభావానికి అభినందనలు తెలిపారు.జట్టు కఠోర శ్రమ, నిబద్ధతతో డివిజన్‌కు నిలకడగా గుర్తింపు తెచ్చారని కొనియాడారు. రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ మాట్లాడుతూ ఆర్పీఎఫ్ విజయవాడ జట్టు విజయం వారి అసాధారణ నైపుణ్యాలకు అవిశ్రాంత కృషికి నిదర్శనమని కొనియాడారు.భవిష్యత్ పోటీలకు ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతుందని అన్నారు.ఈ అద్భుతమైన విజయాన్ని జరుపుకుంటున్న ఆర్పీఎఫ్ విజయవాడ జట్టు రాబోయే కాలంలో మరిన్ని విజయాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు వీసీబీ విద్యా ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ: 2023-24 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్, ఎంసెట్, ఐఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.31.85 లక్షలతో విద్యా ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు చెప్పారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన అయిదుగురు విద్యార్థులకు శుక్రవారం విజయవాడ మొగల్రాజపురంలోని శారదా కళాశాలలో వీసీబీ పాలకవర్గ సభ్యులు అజయ్, బి.రామచంద్ర రావు అవార్డులు అందించారు. నూటికి 90% శాతం పైగా మార్కులు వచ్చిన 10వ తరగతి విద్యార్థులు ఎస్. మోక్షిత వెంకట సాయి (574), సాయి శ్రీ పేరం (471), ఇంటర విద్యార్థిని షేక్.ఆశ్ర ఫాతిమా (941), ఎం.గుణశేఖర్ (918), ఆర్.గీత శ్రీవల్లి (932) లకు చెక్కులు, జ్ఞాపికలు, ప్రతిభ సర్టిఫికెట్‌లను కోటేశ్వర రావు, అజయ్, బి.రామచంద్ర రావు, కళాశాల జనరల్ మేనేజర్ జీవీ రావు జోనల్ మేనేజర్ సి. సుబ్రహ్మణ్యం అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ 2005 నుండి బ్యాంకు విద్యా ప్రతిభ పురస్కారాలు అందజేస్తోందన్నారు. గత 19 సంవత్సరాల్లో 4745 మందికి రూ 21.36 కోట్లు విలువైన చెక్కులను అందజేశామని చెప్పారు. బ్యాంకు సభ్యుల పిల్లలకు ప్రోత్సహించాలనే లక్ష్యంతో తక్కువ వడ్డీకి విద్యా ఋణాలు అందిస్తున్నట్లు తెలిపారు.

వాల్ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కృష్ణలంక రిటైనింగ్ వాల్ డ్రెయిన్ నిర్మాణం, రివర్ ఫ్రంట్ పార్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పూర్తి చేయాలని, రామలింగేశ్వర నగర్ ఎస్‌టీపీ నిర్మాణం పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ శుక్రవారం కృష్ణలంక రిటర్నింగ్ వాల్, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను అడిగి తెలుసుకున్న సమస్యల్లో ఒకటైన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా డ్రెయిన్ నిర్మించాలని ఆదేశించారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి ఏర్పాటు చేసిన కనకదుర్గ వారధి దగ్గర గల రివర్ ఫ్రెంట్ పార్కులో ఫెన్సింగ్ పనులను పూర్తి చేసి త్వరలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. రివర్ ఫ్రంట్ పార్క్ ప్రారంభం నుండి చివరి వరకు నడుస్తూ పార్క్‌లో అధికారులు తీసుకోవాల్సిన చర్యల పట్ల అధికారులకు సూచించారు. రామలింగేశ్వర నగర్ ఎస్టిపి, వాటర్ ట్రీట్మెంట్‌లో జరుగుతున్న ప్రాసెస్‌ని పరిశీలించి పూర్తి కావాల్సిన పనులన్నీ త్వరగా పూర్తిచేసి, వాటర్ ట్రీట్మెంట్‌ను మరింత మెరుగుపర్చాలని సూచించారు. ఈ పర్యటనలు వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి, సీఈ ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరెడ్డి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

శాకాంబరీదేవిగా అమ్మవారు

విశాలాంధ్ర -కంచికచర్ల: కంచికచర్ల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆషాడ మాసం ఆఖరి శుక్ర వారం సందర్భం గా శ్రీ వాసవి అమ్మ వారిని వివిధ రకాల కూరగాయలతో శాఖాంబరి దేవిగా అమ్మవారు దర్శన మిచ్చారు వ్యాపారాలు పాడిపంటలు బాగుండా లని ఆలయ అర్చకులు శంకర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్రనామం విష్ణు సహస్రనామం పారాయణం చేస్తూ జై వాసవి జై జై వాసవి అంటూ అమ్మ వారి నామస్మరణంతో పారా యణ కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

కమిటీ కుర్రాళ్ళు చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట): నగరంలో కమిటీ కుర్రోళ్ళు చిత్ర బృందం సందడి చేసింది. ఈ చిత్రం ఆగస్టు 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర నిర్మాత కొణిదెల నిహారిక తెలిపారు. 90%ం% కిడ్స్ యొక్క భావోద్వేగాలను తెలుపుతూ...యదు వంశీ దర్శకత్వంలో నిర్మించిన కమిటీ కుర్రోళ్ల చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని, చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని ఆమె కోరారు.బందర్ రోడ్డు లోని ఓ ప్రముఖ హోటల్ నందు చిత్ర ప్రమోషన్ లో భాగంగా కమిటీ కుర్రోళ్ళు చిత్ర యూనిట్ మీడియా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కొణిదెల నాగబాబు కుమార్తె కొణిదెల నిహారిక మాట్లాడుతూ....యదు వంశీ దర్శకత్వంలో కమిటీ కుర్రోళ్ల చిత్రం తెరకెక్కనుందని చెప్పారు..ఈ సినిమాతో 20 మంది కొత్త వాళ్లు ఇండస్ట్రీ కి పరిచయం అవుతున్నారని. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా ట్రైలర్‌ను రిలీజ్ చేయగా అది ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. కమిటీ కుర్రోళ్ళు%-% అంతా కూడా మూడేళ్లుగా సినిమా కోసం పని చేస్తూనే ఉన్నారు. అందరూ వారి వారి పాత్రలకు ప్రాణం పోశారన్నారు . ఆగస్ట్ 9న తమ చిత్రం రాబోతోందని. అందరూ చూసి సక్సెస్ చేయలని అన్నారు. తమిళంలో తాను హీరోయిన్గా నటించిన చిత్రం వచ్చే నెలలో విడుదల కానుందన్నారు. మంచి కథ దొరికితే తెలుగులో హీరోయిన్గా నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.అనంతరం డైరెక్టర్ యదు వంశీ మాట్లాడుతూ....విలేజ్‌లో కొంత మంది కుర్రాళ్లు చిన్నప్పట్నుంచి టీనేజ్, యువకులుగా మారే స్థాయి వరకు వివిధ దశలో వారి మధ్య చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించినట్టు చెప్పారు.గోదావరి జిలాల్లోని ఓ ఊర్లో ఉండే 90%ం% కిడ్స్ చిత్రమే ఇది అని చెప్పారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, లిరికల్ సాంగ్స్‌కు చాలా మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరిని ఈ చత్రం ఆకట్టుకుంటుందని, తప్పక చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో చిత్ర నటీనటులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే టీడీపీ సిద్ధాంతం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సామాజిక న్యాయమే టిడిపి సిద్ధాంతం ఎస్సీ వర్గీకరణను తొలుత చేపట్టింది చంద్రబాబు అనాడు చేసిన చట్టాన్ని అత్యున్నత న్యాయస్థానం కుడా సమర్ధించిందని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు క్రీస్తు రాజపురంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచిపెట్టారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతీస్తున్నామన్నారు. అనాడు చంద్రబాబు వర్గీకరణ ఫలితంగానే అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.ప్రస్తుతం మరలా సీఎంగా చంద్రబాబు ఉండటం యధాచ్ఛకం అయినా తమ పార్టీ సిద్ధాంతం కుడా సామాజిక న్యాయమే అన్నారు. తప్పకుండా రాష్ట్రంలో తీర్పు ప్రకారం ప్రభుత్వం నడుకుంటుందన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ల వర్గీకరనే లక్ష్యంగా వెన్ను చూపని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట పటిమ ఫలితంగానే ఈ విజయం లభించిందన్నారు. ఆనాడు 1999 లో వర్గీకరణ జరిగే సమయానికి సీఎంగా చంద్రబాబు,ఎమ్మెల్యేగా ఉన్నారని మరలా ఇప్పుడు వారే ఉండటం సంతోకరం అన్నారు.ఈ తీర్పు ద్వారా ఎస్సీలలో రిజర్వేషన్ ఫలాలు అందుకోలేని అత్యంత వెనుకబడిన వర్గాలకు సైతం న్యాయం జరగడంతో పాటు ఎస్సీల్లో అన్ని ఉప కులాలకు సమాన అవకాశాలు అందనున్నాయన్నారు. ఏపిలో ఎస్సీలకు విద్యా ఉద్యోగాలలో దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మామిడి రాంబాబు, దేవానందం,జై బాబు, సొంగ సంజయ్ వర్మ,తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్రను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు తమ తమ వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

వసతి గృహంలో అదనపు గదులు ఏర్పాటుచేయాలి: సాయికుమార్

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం: సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అదనపు గదులు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి అవనిగడ్డ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అవనిగడ్డలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని సందర్శించామని, విద్యార్థులకు సరిపడా గదులు లేనందువల్ల ఒక్కొక్క గదిలో 15 మంది విద్యార్థులు పడుకుంటున్నారని, గదుల లేమితో ఇబ్బంది పడుతుంటే వసతి గృహం లోనే ఒక గదిని ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయముగా వినియోగిస్తున్నారని,అధికారులు ఇక్కడ నుండి ఆ కార్యాలయాన్ని వేరే చోటికి మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అదనపు గదులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా నాయకులు కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా పింగళి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : జాతీయ పతాక రూపకర్త కీర్తీశేషులు స్వర్గీయ పింగళి వెంకయ్య కృష్ణా జిల్లాకు చెందిన వారు కావటం గర్వకారణమని విజయవాడ డివిజనల్ అదనపు రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ ఎడ్విన్ తెలిపారు. పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా శుక్రవారం రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళ్ళ అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాక రూపకర్తకు దేశవిదేశాల్లో కుడా గుర్తింపు తీసుకురావలసిన అవసరం ఉందన్నారు.ఆయన ఘన కీర్తిని చాటిచెప్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన అసమానమైన కృషికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.పింగళి వెంకయ్య జాతికి జాతీయ జెండా ఆలోచన కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ శైలజ,సిబ్బంది పాల్గొన్నారు.

ఫెర్టీ9 టుగెదర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచారంతో వంధ్యత్వం గురించి ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం 2024ను పురస్కరించుకుని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన వినూత్నమైన టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన మెరుగుపరచడం, ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) పట్ల అంగీకారాన్ని పెంచడం లక్ష్యంగా చేసుకుంది. అదే సమయంలో వంధ్యత్వానికి సంబంధించిన అపోహలను పోగొట్టడం, తమ సంతానోత్పత్తి చికిత్స గురించి తగిన సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా జంటలను ప్రోత్సహించటం చేసింది. ఈ ప్రచారం కింద, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా అంతటా 15 వేర్వేరు ప్రదేశాలలో వీధి నాటకాలు, నుక్కడ్ నాటకాలను ప్రదర్శించింది.

ఇండియా చీర్స్ ఫర్ నీరజ్ ప్రచారాన్ని ప్రారంభించిన శాంసంగ్

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): ఇండియా చీర్స్ ఫర్ నీరజ్ ప్రచారం ద్వారా నీరజ్ చోప్రాకు తమ శుభాకాంక్షలు తెలియజేయడానికి అభిమానులను ముందుకు రావాలని కోరుతున్నట్లు శాంసంగ్ ప్రకటించింది. ఈ ప్రచారంతో, నీరజ్‌కు మద్దతునివ్వడం, శ్రేష్ఠత కోసం ప్రయత్నిస్తూ తన హద్దులు దాటి ముందుకు వెళ్లేలా ఆయనకు ప్రోత్సాహం అందించటం శాంసంగ్ ఇండియా లక్ష్యంగా చేసుకుంది. నీరజ్ చోప్రాకు అందిస్తున్న అభిమానుల మద్దతును పెంచడానికి, వినియోగదారుల ఉత్సాహాన్ని చానలైజ్ చేయడానికి, దేశం యొక్క సామూహిక ప్రోత్సాహాన్ని పెంపొందించడానికి, శాంసంగ్ ఇండియా ఒక చిత్రాన్ని ఆవిష్కరించింది. అనేక సవాళ్లతో పోరాడుతున్న ప్రసిద్ధ అథ్లెట్ యొక్క స్థిరత్వం, సంకల్ప స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, ఈ చిత్రం శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 స్మార్ట్‌ఫోన్ అతని ప్రయాణానికి ఎలా సహాయపడుతుందో హైలైట్ చేస్తుంది.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు
ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర స్థాయి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన ఆదేశించారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లును కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. సుమారు ఆరు వేల మందికిపైగా విద్యార్థులు హాజరు కానున్నారని వారికి అవసరమైన అల్పాహారం త్రాగునీరు అందించేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని సమాచార శాఖాధికారులకు సూచించారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపీఎస్ఆర్టీసీ, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సప్లయి తదితర అధికారుల సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా ఏర్పాట్లును పూర్తి చేయాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ వీఐపీలకు వీవీఐపీలకు ప్రోటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారిగా పాస్‌లను మంజూరు చేయాలన్నారు. రిహార్సల్స్ నిర్వహించే నాటికి పూర్తి స్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో నగరపాలక సంస్థ కమీషనర్ హెచ్ఎం. ధ్యానచంద్ర, ఆర్‌డీవో భవానిశంకర్, డీసీపీలు గౌతమీ శాలి, ఏబీటీఎస్ ఉదయరాణి, చక్రవర్తి, ఏసీపీ దామెదరావు, సమాచార శాఖ రీజనల్ ఇంజనీర్ సీవీ.కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటసుబ్బారావు, ఆర్ అండ్ బీ ఎస్ఇ విజయశ్రీ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో సుహాసిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్ర నాథ్, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, వీఎంసీ ఈఈ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఈ విజయం వెనుక ఎంతో మంది ప్రాణత్యాగం ఫలితమే తప్పా ఒక వ్యక్తి ఖాతాలో సంబరాలు చేయటం హాస్యాస్పదం అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ ఎద్దేవ చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,వర్గీకరణ పోరాటంలో అసువులు బారిన మాదిగ అమరవీరులకు పాలాభిషేకం ద్వారా వారికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న దేశంలోనే మాదిగ మాదిగ ఉప కులాలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ వర్గీకరణ న్యాయమైనది కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు సమర్ధించాయన్నారు. మాదికులకు నిజమైన న్యాయాధికారం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ను వెంటనే పరిగ ణలోకి తీసుకొని తెలంగాణ ముఖ్యమంత్రి ఈ క్షణం నుండి వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారో అదే విధంగా గతంలో ఎస్సీ వర్గీకరణ చేసిన అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా త్వరితగతిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ తీర్పుకు మూల కారణమైన పంజాబ్ హర్యానా ప్రభుత్వాలకు తలవంచి పాదాభివందనం చేస్తున్నాం, వారి శ్రమను బాడుగు నేత కృష్ణ మాదిగ ఖాతాలో వేసుకొని సంబరాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఆ పెద్దమనిషి 20సం.ల కాలంలో ఏ రోజు కోర్టుకు వెళ్లకుండా విచారణ నెల రోజులు ముందు మాత్రమే కోర్టుకు వెళ్లడం నిజం కాదా అని ప్రశ్నించారు.అలాగని వర్గీకరణ పోరాటంలో ద్వితీయ శ్రేణి నాయకులు,కార్యకర్తల పోరాటాల ఫలితమే అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వైయస్ రాజు మాదిగ,జిల్లా నాయకులు గద్దపాటి ప్రసాద్,మాతంగి సంజయ్,వీర్ల అన్వేష్,చొక్కా నరేష్,కిన్నెర సృజన్,దండు రాంబాబు, మనోహర్,ప్రత్తిపాటి వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉద్యోగులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుందాం: విద్యాసాగర్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగుల సమస్యలను అర్ధం చేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ఐదు సంవత్సరాలలో లేనివిధంగా ఆగస్టు నెల ఒకటో తేదీనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు జీతాలు,పెన్షనర్లకు పెన్షన్లు చెల్లించటం హర్షణీయమని ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఏ. విద్యాసాగర్ అన్నారు.గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీవో హోమ్ నందు శుక్రవారం ఉద్యోగ సంఘ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘ నాయకులు గత నెలలో ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు, వర్క్ చార్జడ్, అంగన్వాడి, ఆశ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీనే జీతాలు చెల్లించిన ప్రభుత్వానికి ఉద్యోగులు,పెన్షనర్ల పక్షాన కృతజ్ఞత తెలియజేస్తున్నామన్నారు.గతంలో జీతాలు ఎప్పుడొస్తాయో అని ఎదురుచూసి ఒకరికొకరు జీతాలు పడ్డాయా అని అడిగే ఫోన్ మెస్సేజ్ లు వచ్చేవని ఆర్థిక పరిస్థితులతో సతమతమయ్యే ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఖాతాలలో జమ అయ్యాయనే బ్యాంకు నుండి వచ్చిన ఫోన్ మెసేజ్ లు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఐదు ఏళ్లుగా గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చూపిన వివక్షత, నిర్లక్ష్య ధోరణితో విసిగివేసారిన ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగుల సంక్షేమం గౌరవం పట్ల శ్రద్ధ చూపుతున్నరన్నా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని జీతాల చెల్లింపులతో పాటు కొత్త డీఏ సొమ్మును కూడా జత చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోరే ప్రభుత్వానికి ఉద్యోగులందరూ అంకితభావంతో సేవలందించి ముఖ్యమంత్రి ఆలోచనావిధానాలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధిలో పూర్తీ భాగస్వాములు అయ్యేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉండాలన్నారు. పేద, బలహీన వర్గాలకు, వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు ఒకటో తేదీనే 97 శాతం పెన్షన్లు చెల్లించడం సంతోషదాయకమన్నారు. ఒకటవ తారీఖు సామాజిక పెన్షన్లు 6 గంటలకల్లా వివిధ కారణాలవల్ల మొదలుపెట్టని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన షోకాజ్ నోటీసుల్ని ఉపసంహరించి వారి మీద చర్యలు తీసుకోకూడదని, భవిషత్తులో అటువంటివి పునరావృత్తం కాకుండా ఉద్యోగులు జాగ్రత్త పడతారని తెలిపారు. సాంకేతిక సమస్యలకు ఉద్యోగులను బాధ్యులను చేయొద్దని విద్యాసాగర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ డి. సత్యనారాయణ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ బి . సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు డి. విశ్వనాథ్ నగరఅధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు నజీరుదీన్ మధుసూదనరావు వి వి ప్రసాద్ కె. శివశంకర్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

నాటుసారా అడ్డాగా
మారుతున్న విస్సన్నపేట

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: నాటుసారా, తెలంగాణా మద్యం విక్రయాలకు విస్సన్నపేట అడ్డాగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సారా, మద్యం విక్రేతలు బహిరంగంగా వీటిని కొనసాగించటమే కాక, ప్రత్యేకంగా సేవించేందుకు అవసరమైన పాకలు నిర్మించినా, అధికారులు కిమ్మనకపోవటం పట్ల విమర్శలకు బలం చేకూరుతోంది. స్థానిక పుట్రేల రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయ కూడలి అడ్డాగా పెద్దఎత్తున నాటుసారా, తెలంగాణా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. 'డాన్ శ్రీను' అనే పేరుతో ఒక యువకుని కనుసన్నల్లో ఇక్కడ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. తనకు అధికారపార్టీ, అధికారులతో సన్నిహిత సంబంధాలున్నందున ఇక్కడ ఎటువంటి భయం అక్కర్లేదంటూ సదరు డాన్ శ్రీను అభయం ఇస్తుండటంతో విక్రేతలు బహిరంగ విక్రయాలు కొనసాగిస్తున్నారు. భూ క్రయ, విక్రయాలకు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే ప్రజలు, ముఖ్యంగా మహిళలు మద్యం బాబుల ఆగడాలతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రహదారి మార్జిన్‌ను కొన్ని అడుగుల మేర ఆక్రమించి పాకలు నిర్మించి, పరదాలతో గదులుగా రూపొందించి, నాటుసారా సేవించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయటంతో తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మందుబాబుల హడావిడితో ఈ ప్రాంతం కోలాహలంగా మారుతోంది. విస్సన్నపేటలో చాటుగా గంజాయి సేవించే పలువురు యువకులు సైతం సారా విక్రేతలతో సత్సంబంధాలు పెట్టుకుని, ఇక్కడ ఏర్పాటు చేసిన పాకల్లో గంజాయి సేవిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుశాఖ గత కొద్దిరోజులుగా గ్రామంలో గంజాయి సేవిస్తున్న యువకులు లక్ష్యంగా దాడులు పెంచింది. పలువురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, కౌన్సిలింగ్ చేస్తుండటంతో వీరంతా పోలీసుల కళ్ల నుంచి తప్పించుకునేందుకు ఈ ప్రాంతంలో తలదాచుకుంటున్నట్లు కొందరు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో నివసించే ఒక మహిళ గుడిలో పూజ చేసుకుని, ఇంటికి వెళుతుండగా, మద్యం మత్తులో కొందరు అటకాయించి, అత్యాచారయత్నానికి ప్రయత్నించారు. స్థానిక యువకులు సమస్యను గుర్తించి, సదరు మహిళను కాపాడి, ఇంటికి పంపారు. ఇదే తరహాలో మరికొన్ని సంఘటనలు సైతం ఈ ప్రాంతంలో చోటు చేసుకున్నా, నాటుసారా, తెలంగాణా మద్యం విక్రయాలు మాత్రం ఆపే నాథుడు కరవయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు, సెబ్ అధికారులు ఇప్పటికైనా ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి, శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పుట్టిన నాటి నుండి తల్లి పాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని చనుబాలుకు అవసరమైన ఔషదం మరొకటి లేదని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన అన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా మౌలిక వసతులు కల్పించి, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను అంగన్‌వాడీలో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టర్ గుణదల, క్రీస్తురాజుపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి పోష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలని, అమృతంతో సమానమైన తల్లి పాలు బిడ్డకు రోగనిరోధక శక్తి కలిగి ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. నేటి సమాజంలో మహిళలు సౌందర్యం తగ్గుతుందనే అపోహతో బిడ్డలకు చనుబాలు ఇవ్వకుండా పోతపాలను పడుతున్నారన్నారు. పోతపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదని, తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమని, పుట్టిన బిడ్డకు మొదటి వెయ్యి రోజులు కీలకమని, శిశువుల మెదడు, శారీరక అవయవాల అభివృద్ధికి అయోడిన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల, ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ కల్పిస్తుందన్నారు. జిల్లా మహిళ శిశు సంక్షేమాధికారి ఉమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం, జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సీడీపీవో మంగమ్మ, సూపర్‌వైజర్ రెహన, పిన్నమనేని సిద్ధార్థ వైద్యాశాల మెడికల్ ఆఫీసర్ డా.పద్మజచౌదరి, సోషల్ వర్కర్ నిస్సార్‌బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్‌టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రధానంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు(బ్లాక్ స్పాట్)లపై సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ(డీఆర్ఎస్‌సీ) సమావేశం జరిగింది. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వీ.రాజశేఖరబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర, డీసీపీలు గౌతమిశాలి, కే.చక్రవర్తి, డీటీసీ ఎం.పురేంద్ర తదితరులు హాజరైన ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్‌లు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ అమలు, వీఎంసీ సురక్షిత రవాణా ప్రణాళిక, రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం ఏఎస్‌టీరామ్(యాక్సనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా కమిటీలో చర్చించారు. ఇప్పటికే బెంగళూరులో అమల్లో ఉన్న ఈ వ్యవస్థపైన, జిల్లాలో రహదారి ప్రమాదాల వివరాలను డీటీసీ ఎం.పురేంద్ర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 2023లో 1,522 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 373 మరణాలు నమోదయ్యాయన్నారు. అదే విధంగా 2024 (జనవరి-జూన్)లో 694 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 209 మరణాలు నమోదయ్యాయని, ఈ మరణాల్లో జాతీయ రహదారులపై 104, రాష్ట్ర హైవేలపై 41, ఇతర రహదారులపై 64 సంభవించాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీలో భాగంగా ఉన్న శాఖల అధికారులు నిబద్ధతతో, సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-30, ఎన్‌హెచ్-65, ఎస్‌హెచ్-192, ఎస్‌హెచ్-236, ఎస్‌హెచ్-32, ఇతర రహదారుల్లో మొత్తం గుర్తిరంచిన 139 బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఐ-రాడ్ యాప్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్టర్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలపై విద్యా సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే సమయంలో 108 వాహనాల స్పందన సయయాన్ని మరింత మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్ఎస్‌సీ సమావేశంలో ప్రతి నిర్ణయాన్నీ పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.

సరైన డేటా విశ్లేషణతో ప్రణాళికల రూపకల్పన-సీపీ రాజశేఖరబాబు

జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. 108 వాహనాలన్నిటినీ కూడా జీపీఎస్‌తో అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. మనం తీసుకునే చర్యలు విలువైన ప్రాణాలను కాపాడతాయని, అందులో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ దిశగా సరైన కార్యాచరణతో రహదారి ప్రమాదాలను నివారిద్దామని ఎర్కొన్నారు. ఈ సమావేశంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్‌యాదవ్, డీసీహెచ్ఎస్ డా.బీసీకే నాయక్, ఆర్ అండ్ బీ ఎస్ఈ విజయశ్రీ, పాఠశాల విద్యాశాఖ ఏడీ కేవీఎన్.కుమార్, ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ లతబీ, వలంటరీ హెల్త్, ఎడ్యుకేషన్ అండ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ యూనిట్ రహదారి భద్రత ఎన్జీవో ఫౌండర్-డైరెక్టర్ ఎం.వాసుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం, కందిపప్పు అమ్మకాలు

విశాలాంధ్ర, కూచిపూడి: గత నెల రోజుల్లో ధరల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నిత్యావసర సరుకులు అయిన బియ్యం, కందిపప్పు ధరలు ప్రభుత్వం ఆదేశాలతో రెండుసార్లు తగ్గించి విక్రయాలు నిర్వహించామని మొవ్వ తహసిల్దార్ (పూర్తి దాదాపు బాధ్యతలు) సిహెచ్ గోపాలరావు, సివిల్ సప్లై స్ డీ.టీ. బీవీ రంగారావు (పామర్రు) శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. కూచిపూడి రైతు బజార్లో విక్రయిస్తున్న కందిపప్పు కిలో ధర 160 రూపాయల నుంచి 150 రూపాయలకు తగ్గించామని, బియ్యం ధర కిలో 48 నుంచి 47 రూపాయలకు తగ్గించామని, స్టీమ్డ్ రైస్ కిలో 49 నుంచి 48 రూపాయలకు తగ్గించిన ధరలతో రైతు బజార్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

తహశీల్దార్ మస్తాన్‌రావు బాధ్యతలు

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండల తహశీల్దార్ గా కలిదిండిమస్తానరావు శుక్రవారం మధ్యాహ్నం డీ.టీ. గోపాల్ రావు నుంచి బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు లో తాసిల్దారుగాపనిచేస్తూ బదిలీపై తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లారు. ఈయన ఇటీవల జరిగిన బదిలీలలో తిరిగి కృష్ణా జిల్లా పంపగా మొవ్వ మండలానికి నియమించబడ్డారు. ఈయనను డిప్యూటీ తాసిల్దార్లు సిహెచ్ గోపాల రావు (రెగ్యులర్), కే శ్రీనివాసరావు (రీ సర్వే), మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈడే విజయలక్ష్మి,, మండల సర్వేయర్ ఏ. కిషోర్, జూనియర్ అసిస్టెంట్ గుమ్మడి శామ్యూల్, ఎండి ఖతీజాబేగం, వీఆర్వోలు, వీఆర్ఏలుకలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో పుష్పగుచ్చాలతో అభినందించారు.అనంతరం తాసిల్దార్ పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

వైభవంగా శాకంబరీ ఉత్సవాలు

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలోని పలు దేవలయాలలోని నిలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శకంబరీ దేవి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం పలు దేవాలయంలో అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరల అలంకరణలో శ్రీ శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి వేద పండితులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాడ మాస చివరి శుక్రవారం పురస్కరించుకొని దేవస్థానంలో శాకాంబరి ఉత్సవాలు నిర్వహించారు. ఈనెల ఐదో తేదీ నుండి దేవస్థానంలో శ్రావణ మాస పూజలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి.

భక్తులకు అన్నసంతర్పణ

విశాలాంధ్ర అవనిగడ్డ : 3 వేల మంది భక్తులకు రాజశేఖర స్వామి వారి దేవస్థాన అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. శుక్రవారం మాసశివరాత్రిని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో వేకువజామునే స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని అన్నాభిషేకంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకుని సామూహికంగా లింగాష్టకం పారాయణం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వామి వార్లకు అభిషేకాలు, అర్చనలు అనంతరం విశేషంగా ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అలంకరించారు. ఈ మాసశివరాత్రి సందర్భంగా ప్రతి నెల నిర్వహించే అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయగా 3 వేల మంది భక్తులకు పైగా పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

అమ్మవార్లకు ఆషాడ సారె సమర్పణ

విశాలాంధ్ర అవనిగడ్డ : అవనిగడ్డలోని అమ్మవార్లకు ఆషాడ సారె సమర్పించారు. శుక్రవారం ఆషాడ బహుళ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో లక్ష్మీ అమ్మవారికి, గీతామందిరంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి , రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో రాజరాజేశ్వరి అమ్మవార్లకు భక్తు శ్రద్ధలతో మహిళా భక్తులు ఆషాడ సారె సమర్పించారు. మచిలీపట్నంకు చెందిన దేసు అన్నపూర్ణమ్మ(దేవుడమ్మ) ఆధ్వర్యంలో భక్తులు మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవార్లకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చలిమిడి, చీర, సారు,11 రకాల మిఠాయిలతో సారె సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని సామూహికంగా విష్ణు సహస్ర నామం, లలిత సహస్ర నామ సోత్ర పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీదేవి పాల్గొనగా అర్చక స్వాములు దివి రఘు, దివి నరసింహామూర్తి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. గీతామందిరం కమిటీ ధర్మకర్త శ్రీహరిబాబు దంపతులు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.